# ట్రాఫిక్ జామ్

**-బి. వి. శివప్రసాద్**

ఇది నా చిరకాల మిత్రుడు వెంకటరత్నం సజీవ కథ. జీవన యానంలో మా వృత్తి పథాలు వేరైనా, మా మైత్రి చాలాకాలంగా పదిలంగానే ఉంది. నేను 'ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్'లో పట్టా పుచ్చుకుని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగినయ్యా. తను గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి పోలీస్ సెలక్షన్‌లో ఎంపికై ట్రాఫిక్ పోలీసయ్యాడు.

రోజూ నేను ఆఫీసుకు వెళ్లే దారిలో ఒక రద్దీ కూడలిలో గత కొంత కాలంగా వెంకటరత్నం విధి నిర్వహణ గావిస్తున్నాడు. చిన్నప్పటి నుంచి తనది సున్నిత స్వభావం. వాళ్ల ఫ్యామిలీలో తనే పెద్దవాడు. తన తర్వాత తన చెల్లెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు. అందరూ కలిసి ఓ చిన్న ఇంట్లో ఉంటుండేవారు. వాళ్ల నాన్నా ఎల్ఐసీ ఏజెంటుగా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తూ ఉండేవాడు. ఆర్థికంగా వెనుకబడిన తరగతికి చెందిన కుటుంబం. చదువులో బ్రైట్‌గా ఉండేవాడు కాదుగానీ 'స్పోర్ట్స్ అండ్ గేమ్స్'లో ఫస్ట్. ఒక రకంగా అదే అతనికి పోలీసు ఉద్యోగాన్ని తెచ్చిపెట్టింది. పెళ్లైన తర్వాత ఇద్దరు పిల్లలతో లక్ష్మీనగర్‌లో కాపురముంటున్నాడు.

తన తమ్ముళ్లు, చెల్లెళ్ల బాధ్యత కూడా తానే తీసుకుని వాళ్లనూ ప్రయోజకులను చేస్తున్నాడు. రోజూ నేను ఆఫీసుకు వెళ్లి వచ్చే దారిలో తను డ్యూటీ చేస్తుం డటం వల్ల, తను నా మిత్రుడవ్వటం మూలాన అతడు విధి నిర్వహణలో ఉండగా పరిశీలిస్తుండటం అలవాట యింది. దాంతో సహజంగానే ట్రాఫిక్ పోలీసులంటే సానుభూతి. వారు డ్యూటీ ఉన్నంతసేపూ నిలబడి పని చేయాల్సిందే.

మిత్రుడు కన్పించిన ప్రతిసారీ ప్రముఖ సినీనటుడు చిత్తూరు నాగయ్య గారి మాటలు గుర్తొస్తూ ఉంటాయి. ఆయన తన ఆత్మకథలో తనకు ట్రాఫిక్ పోలీసులంటే ఎనలేని గౌరవాభిమానాలున్నట్లు రాసుకున్నారు. ఆయన కారులో ప్రయాణిస్తూ దారిలో ట్రాఫిక్ పోలీసు కన్పించిన ప్రతిసారీ చెయ్యెత్తి సెల్యూట్ చేసేవారట! ఎంతటి సున్నితమైన ఆలోచనా ధోరణి!

ఎండకు మండి, వానకు చివికి ట్రాఫిక్‌ను నియం త్రించడంలో తనమునకలై విధి నిర్వహణ గావించే వాడు ట్రాఫిక్ పోలీసు. మానసికంగా కూడా ఎంతో అప్రమత్తతో నిర్వహించవలసిన బాధ్యత అది. అలా వెంకటరత్నాన్ని చూసిన ప్రతిసారీ నాకు అతని మీద అంతులేని సానుభూతి కలిగుతూ ఉండేది. ఏమైందో, గత కొద్ది రోజులుగా ఆ జంక్షన్‌లో నా మిత్రుడు కన్పిం చడంలేదు. అలా ఓ వారం పది రోజులు గడిచి పోయాయి. ఇక ఆగలేక అతని ఇంటికి ఫోన్‌చేశా. వాళ్లబ్బాయి ద్వారా తెలిసిన విషయమేమిటంటే వెంకట రత్నానికి సివియర్ 'బ్రాంకైటిస్' అలాక్ అయిందట. ఇంకా ఆస్పత్రిలోనే ఉన్నాడని, మరో వారం రోజుల తర్వాత గానీ డిశ్చార్జి చెయ్యరని తెలిసింది.

ఆ రోజు సాయంత్రం ఆఫీసు నుంచి రాగానే, నా శ్రీమతిని తీసుకుని ఆస్పత్రికి వెళ్లా. వెంకటరత్నం బెడ్ మీద కన్పించాడు. మనిషి చాలా నీరసంగా ఉన్నాడు. పక్కనే అతని భార్య, పిల్లలు ఉన్నారు.

## స్వర్ణహంస ఎగిరిపోయింది...

ముళ్ళపూడి రాసిన ముగ్గు
బాపు గీసిన ముగ్గు
ఎమ్వీయల్ తీసిన ముగ్గు
శేషేంద్ర పదాల మొగ్గల ముత్యాల ముగ్గు

పాలరాతి ప్యాలెస్‌లోంచి
పాట ఒకటి వచ్చింది
తెలుగు సినీ తోటలోకి
కొత్త అత్తరుని తెచ్చింది

లిల్లీలు... గుల్‌మొహరులు... గులాబులు
పూలన్నీ దుఃఖంతో - శిరసుని అవనతం చేసు కున్నాయి
పాలరాతి శిల్పాలు సైతం - విషాద బాష్పాలు రాల్చాయి...
వృక్షాల మీది పక్షులే శేషేంద్రుని దోస్తులైనాయి!

ఇదీ - కృతీ ప్రకృతీల పక్కా దోస్తానా
ఇగిరిపోక... మిగిలిపోయిన కవితా మస్తానా...

అరే...
స్వర్ణహంస ఎగిరిపోయింది
ఋతుఘోష మిగిలిపోయింది

-కందాళై రాఘవాచార్య
-వి. పి. చందన్‌రావు

('పత్రికా' ముఖంగా మహాకవి శేషేంద్ర శర్మగారికి మా నివాళి)

మాటల్లో తెలిసిందేమిటంటే, ఇది తనకు మామూలే నని, ఆరు నెలలకోసారి ఈ బ్రాంకైటిస్ బారిన పడడం తప్పదని! కొన్ని రోజుల ట్రీట్‌మెంట్ తర్వాత తగ్గిపో తుందని. కానీ ఈసారి అటాక్ సివియర్‌గా ఉండడం వల్ల అది ఆస్త్మా కిందకి దారితీసే ప్రమాదమున్నట్లు డాక్టర్లు నిర్ధారించారు. జాగ్రత్తలు చెప్పి ఇంటికి తిరిగి వచ్చాము.

ఆ రాత్రి నాకు కలత నిద్ర. ఏవో పీడకలలు. అందులో ఒకటి మరీ భయంకరమైనది. వెంకటరత్నం గురించే. తనకి 'లంగ్ క్యాన్సర్' వచ్చినట్లు, అలా బాధ పడీ పడీ ఆరు నెలల తర్వాత మరణించినట్లు. ఆ కల ఉన్నంతసేపూ నిజంగానే తోచింది. కళ్ల ముందు హృదయ విదారకంగా రోదిస్తున్న అతని కుటుంబ సభ్యులు, అనిశ్చితి పరిస్థితుల్లో పడుతున్న వారి భవిష్యత్తు. చూస్తూ కూడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి. అతి కష్టంమీద ఆ రాత్రి మరో పగలుగా మారింది.

నేను రొటీన్‌గా తయారై ఆఫీసుకెళ్లాను. కానీ నా బుర్రనిండా గజిబిజి ఆలోచనలు. పలు ప్రశ్నలు. జీవి తంలో నన్ను ఒక తీవ్రమయిన సంఘర్షణకు గురిచేసిన సందర్భమిది. నా ఆలోచనలు పరిపరి విధాలుగా పరిభ్రమిస్తున్నాయి. వెంకటరత్నం గురించిన పీడకల నిజమైతే పరిస్థితి ఏమిటి అన్నది ప్రధానాంశంగా నా ఆలోచనలు సాగుతున్నాయి. ఇలాంటి వ్యవస్థకు కారణాలేంటి? రోజురోజుకీ అపరిమితంగా పెరిగి పోతున్న వాహన కాలుష్యమా? ట్రాఫిక్ పోలీసుల గురించి అంతగా పట్టించుకోని వారి డిపార్ట్‌మెంటా? నానాటికీ తరిగిపోతున్న పచ్చదనమా? జన, భవనా రణ్యాలుగా మారిపోతున్న పట్టణాలు, నగరాలా? ఏది కారణం? ఈ కారణాలకు బాధ్యత ఎవరిది? ఈ పరిస్థితిని ఎవరు, ఎలా చక్కదిద్దుతారు? ఇందులో ఓ బాధ్యత కలిగిన సామాజిక పౌరుడిగా నా బాధ్యత ఎంత? నేనేమి చేయగలను? ఇలాంటి ప్రశ్నలు, ఆలోచనలు నా మస్తిష్కాన్ని తరచుగా చుట్టుముడు తున్నాయి.

ఇదిలా ఉండగా, మరో పది రోజుల తర్వాత వెంకటరత్నం నేను ఆఫీసుకెళ్తున్న దారిలో, విధి నిర్వహణలో మళ్లీ ప్రత్యక్షమయ్యాడు. ఈసారి అతను నాకు నిర్లిప్తంగా, నీరసంగా కన్పించాడు. నిజానికి అతను జీవచ్ఛవంగా మారినట్టు నా అంతరాత్మకు తోచింది. ఈ పరిస్థితి ఎలా మారుతుంది? నాకు నా వంతుగా ఏం చెయ్యాలో తెలియడంలేదు. మీకేమైనా తెలుసునా? ■

## నేటి దేశభక్తులు

(నానీలు)

దేశమును
ప్రేమించడమంటే
దేశ సంపద
మెక్కడమా భయ్యా!
అడ్డదారిలో
కోట్లు సందించావు
కాటికి వస్తాయా!
తమ్ముడా!
మంచి అన్నది
పెంచడమంటే
మంది కొంపలు
ముంచడమా సోదరా!
గట్టి మేలు
తలపెట్టడమంటే
నమ్మించి
గొంతులు కోయడమా బద్మాష్!
మరచిపోయింది
నేటితరం
ఎన్ని త్యాగాలు చేస్తే
వచ్చిందో స్వాతంత్ర్యం

-మల్లయ్య

## మెరుపు

కన్నీరు / వృధాకాదు
కనీసం రెప్పలన్నా
క్షాళితమవుతాయి!
పెదవుల నుంచి రాలిన
ఓ విషాదరేఖ...
రేపటి ఉదయానికి
తాళపు చెవి కావొచ్చు!
చీకటిని నేను ప్రేమించడానికి కారణం
దాని కడుపులోని వెలుగులే!!

-దాస్యం సేనాధిపతి